ఓం

# శ్రీ గంగా అన్నపూర్ణ సమేత శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం

## పొనుగుబాడు, ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా.

శ్రీ శివస్తోత్రం

వందే శంభు ముమాపతిం సురగురుం వందే జగత్కారణం,
వందే పన్నగ భూషణం మృగధరం వందే పశునాం పతిం,
వందే సూర్యశశాంకవహ్ని నయనం వందే ముకుంద ప్రియు,
వందే భక్తజ నాశ్రయించ వరదం వందే శివం శంకరం!!.



# శ్రీగంగా అన్నపూర్ణ సమేత శ్రీకాశీవిశ్వేశ్వర ఆలయ చరిత్ర

**'జంపనోరి గుడి' అని ఎందుకు అంటారు?**

శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి వారి దేవస్థానముకు ప్రజలందరూ పిలిచే "జంపనోరి గుడి" అనే మరో పేరు ఉంది. అలా పిలవటానికి కారణం, దేవస్థానం చరిత్ర తెలుసుకోవాలంటే మనకు జంపనివారి వారసుల చరిత్ర కూడా తెలిసుండాలి.

పొనుగుపాడు గ్రామానికి చెందిన జంపని పెద్దయ్య, కోటమ్మ దంపతుల సంతానం వెంకటేశం, వెంకటరమణమ్మ. జంపని పెద్దయ్య భార్య కోటమ్మ, అదే కుటుంబానికి చెందిన వంకాయలపాటి వెంకట్రాయుడు తోబుట్టువు. వెంకట్రాయుడు మొదటి భార్య జంపనివారి ఆడపడుచు మహలక్ష్మమ్మ. రెండవ భార్య ఇదే గ్రామానికి చెందిన మానుకొండవారి ఆడపడుచు రుక్మిణమ్మ. వెంకట్రాయుడు మొదటి భార్య సంతానం ఆదెమ్మ, లింగయ్య, నారయ్య, వెంకయ్య. రెండవ భార్య సంతానం రామయ్య. రామలక్ష్మమ్మ. మహలక్ష్మమ్మ, ఆదెమ్మ, కౌసల్యమ్మ.

రెండవ భార్యకు ద్వితీయ సంతానంగా జన్మించిన రామలక్ష్మమ్మ వివాహం వెంకట్రాయుడు అక్క కుమారుడు వెంకటేశంతో జరిగింది. ఈ దంపతులకు సంతతి లేదు. అప్పట్లో ఈ రెండు కుటుంబాలు కలిసే ఉండేవి. సుమారు 150 సంవత్సరముల క్రిందట ఉమ్మడిగా వివిధ ప్రాంతాలలో మూడొందల ఎకరాలకు పైగా భూమి ఉండేది.

వంకాయలపాటి వెంకట్రాయుడు కాలం చేసిన తరువాత మొదటి భార్య మహలక్ష్మమ్మ సంతానం లింగయ్య, నారయ్య, వెంకయ్య అలాగే రెండవ భార్య రుక్మిణమ్మ కుమారుడు రామయ్య, వెంకటేశం, రామలక్ష్మమ్మ దంపతులు జాయింటు ఆస్తుల పరిరక్షణ, కుటుంబ సభ్యుల బాగోగులు చూసారు. రామలక్ష్మమ్మ తరుపున తిక్కిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన తన ఆడబిడ్డ కుమార్తె మర్రి రామలింగయ్యకు తన స్వంత చెల్లెలు ఆదెమ్మ(పొనుగుపాడు గ్రామానికే చెందిన కొరిటాల శేషయ్య భార్య) ప్రథమ కుమార్తె రత్తమ్మతో వివాహం జరిపించి ఆ దంపతులను పొనుగుపాడు తీసుకు వచ్చింది.

వెంకట్రాయుడు, మహలక్ష్మమ్మ (రెండవ భార్య) దంపతుల నాలుగవ సంతతిగా జన్మించిన కుమార్డు వెంకయ్యకు ఇదే గ్రామానికి చెందిన మాచవరపు వారి ఆడపడుచు మహలక్ష్మమ్మను వివాహమాడారు. ఈదంపతులకు సంతానం ఏకైక కుమార్తె బొజ్జమ్మ. వెంకయ్య పెద్ద సోదరి ఆదెమ్మ, రాయంకుల బుచ్చయ్య దంపతుల ప్రథమ సంతానంగా జన్మించిన కుమారుడు రాయంకుల తాతయ్యతో వివాహం జరిగింది. జంపని, వంకాయలపాటి ఉమ్మడి ఆస్థిపాస్థులు పరిరక్షణకు వారసుడుగా పలుదేవర్లపాడు నుండి రాయంకుల తాతయ్య, బొజ్జమ్మ దంపతులును పొనుగుపాడు తీసుకు వచ్చారు.

జంపనివారి ఆస్థులకు వారసులుగా వచ్చినందున మర్రి, వంకాయలపాటి, రాయంకుల కుటుంబాలను "జంపనివారు" అని పిలుస్తారు. ఇప్పటికీ ఆ మూడు కుటుంబాల వారసులను "జంపనివారు" అని అంటుంటారు.

ఈ కుటుంబాలకు చెందిన జంపని వారసులు శంఖుస్థాపన చేసి, ఆలయ నిర్మాణం వారిచే జరిగినందున ఈ గుడిని "జంపనివారి గుడి" అని వాడుకలోకి వచ్చింది.

శివాలయం అనవచ్చు గదా? శ్రీ గంగా అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం అని అంటారెందుకు?



ఆలయంలో ప్రతిష్టించిన శివలింగాన్ని నేరుగా కాశీ నుండి వంకాయలపాటి వెంకయ్య తీసుకు వచ్చారు. ఆ రోజుల్లో విగ్రహాలు తీసుకురావటానికి తొందరగా అందరూ ఇష్టపడరు. జంపనివారసులలో ఒకరైన వంకాయలపాటి వెంకయ్య ముందుకువచ్చి ప్రయాణ సాధనాలు సరిగా లేని ఆరోజుల్లో విగ్రహం శివలింగాన్ని నేరుగా కాశీ (వారణాసి) నుండి నిష్ఠ, నియమాలుతో తన చేతుల మీదుగా గ్రామం చేరేంతవరకు పాదాచారులై జాగ్రత్తగా తీసుకువచ్చారు.

ఆకార్యక్రమం రాయంకుల తాతయ్య నేతృత్వంలో జరిగింది. తదితర జంపని వారసుల కుటుంబసభ్యులు ఆ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. కాశీ నుండి (వారణాసి) విగ్రహం తీసుకు వచ్చి ప్రతిష్ఠించినందున ఆ ఆలయంనకు "శ్రీశ్రీశ్రీ గంగా అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి దేవస్థానం"గా నామకరణం చేసారు. అప్పటి నుండి ఈ దేవస్థానంను శ్రీ గంగా అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం అని వ్యవహరిస్తారు.

**ఆలయ శంఖుస్థాపన:** జంపని వారి వారసులు అవిభక్త కుటుంబంగా ఉన్నప్పుడు వంకాయలపాటి వెంకట్రాయుడు, రుక్మిణమ్మ(రెండవ భార్య) దంపతుల కుమారుడు రామయ్య 1913లో ఒక యకరం విస్తీర్ణం (డి.నెం. 516ఎ) నందు దేవస్థానం నిర్మాణానికి శంఖుస్థాపన చేసారు. రామయ్య తరువాత కొద్దికాలానికి పరమేశ్వరునిలో ఐక్యమయ్యారు. రామయ్య వారసులతో శంఖుస్థాపన కార్యక్రమం చేసిన నేను ప్రతిష్ట రోజుకు ఉండకపోవచ్చు అని అరోజు యాదృచ్ఛికంగా అని, దేవస్థానం నిర్మాణం నిర్విఘ్నంగా కొనసాగించాలని చెప్పారు. ఆ శంఖుస్థాపన కార్యక్రమంలో రామయ్య సోదరి జంపని రామలక్ష్మమ్మ (జంపని కుటుంబంలో చివరి వ్యక్తి), మర్రి రామలింగయ్య, రాయంకుల తాతయ్య, వంకాయలపాటి పెద్దయ్య, రత్తయ్య, వెంకయ్య, మాధవరాయుడు, కోట్లింగంలు పాలుపంచుకొన్నారు. తరువాత దేవాలయ నిర్మాణ కార్యక్రమం తాతయ్య, పెద్దయ్య, వెంకయ్య, రామలింగయ్య నేతృత్వంలో రామలక్ష్మమ్మ, మాధవరాయుడు, రత్తయ్య, కోట్లింగం సహకారంతో దేవాలయ నిర్మాణం 1917 ఫిబ్రవరి నాటికి పూర్తి అయింది.

**విగ్రహ ప్రతిష్ట:** నలనామ సంవత్సరం (1916-17) ఫిబ్రవరిలో ప్రతిష్టించారు. అదే సమయంలో ఆలయానికి అభిముఖంగా ధ్వజస్తంభం ప్రతిష్టించబడింది. శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి వారి విగ్రహంతో పాటు ఆలయంలో అమ్మవారి విగ్రహం, విఘ్నేశ్వరుడు, వీరభద్రుడు, నందీశ్వరుడు ఆంజనేయస్వామి విగ్రహలు ప్రతిష్టించారు.

**అలయ రాజగోపురం:** రాజగోపురం నిర్మించాలనే ఉద్దేశ్యంతో దేవాలయ నిర్మాణంతో పాటు 1917 ఫిబ్రవరి నాటికి 18" x 22" రాతిది దిమ్మెకట్టుబడి నిర్మించారు. ఆ తరువాత ఆ ఆలోచనకు బద్ధులై అప్పటి జంపని వారసులు ఆలయం ముందు ఐదు అంతస్థులతో ఎనభై ఐదు అడుగుల ఎత్తుకలిగిన రాజగోపురం 1937లో ప్రారంభించి 1939 నాటికి పూర్తి చేశారు. ఈ రాజగోపురం గుంటూరు జిల్లాలో మంగళగిరి ఆలయ రాజగోపురం తరువాత రెండవదిగా ప్రసిద్ధి చెందింది.









**కీర్తి ధ్వజం:** ఆలయంనకు వెలుపల, రాజగోపురం ముఖద్వారం ముందు స్థాపించిన కీర్తి ధ్వజం ఏకశిలతో తయారు చేయబడింది. దీనిని పిడుగురాళ్ళ మండలం, పిన్నెల్లి నుండి గ్రామస్తుల సహాయ సహకారాలతో జంపనివారసులు చాలా వ్యయ ప్రయాసలకోర్చి తీసుకు వచ్చారు. కీర్తిధ్వజంనకు జీవధ్వజం, శక్తిధ్వజం అను పేర్లతో కూడా వ్యవహరిస్తారు. ఎటువంటి సాంకేతిక సహాయం లేకుండానే ఆరోజుల్లోనే ఇటువంటి ధ్వజస్తంభం ప్రతిష్ఠించుట చాలా గొప్ప విషయం.

**దేవుని కళ్యాణ మండపం:** స్వామి వారి కళ్యాణం భక్తులు వీక్షించుటకు ప్రత్యేకంగా ఆలయ ఆవరణలో ఈశాన్యం వైపు కళ్యాణ మండపం నిర్మించబడింది.



**యజ్ఞశాల:** దేవస్థానం ఆవరణలో ఆగ్నేయాన లోగడ నిర్మించిన యజ్ఞశాల శిధిలావస్థలో ఉన్నందున తిరిగి వంకాయలపాటి బలరామకృష్ణయ్య గారు 1994లో పున: నిర్మించారు.

**కళావేదిక :** 1994వ సంవత్సరంలో బలరామకృష్ణయ్య గారి కుమార్తె లక్ష్మీ కళావతి అల్లుడు పోనుగంటి రమేష్ గారిచే నిర్మించబడినది.





**నవగ్రహాలు:** ఆలయ ఆవరణలో ప్రధాన గర్భగుడికి ఉత్తరం వైపు నవగ్రహ మండపమును రాయంకుల తాతయ్య పంతులు గారి కుమార్తె డాక్టరు లక్ష్మీప్రసన్న, అల్లుడు డాక్టరు ఆరె శ్రీనివాసరావు దంపతులచే నిర్మించబడినది. కొంతమంది దాతల సహకారంతో నవగ్రహ విగ్రహాలు 1994లో ప్రతిష్ఠించటం జరిగింది. నందీశ్వరుడు, కాలభైరవస్వామి, నాగేంద్రస్వామి విగ్రహాలకు కూడా ఆ సంవత్సరంలోనే ప్రతిష్ఠలు జరిగినవి.

**ఊరేగింపు రథం:** శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామివారి కళ్యాణం జరిగిన తరువాత రథంపై ఊరేగింపు ఉత్సవం జరుపుటకు రథం సమకూర్చబడింది.

**మొదటి కళ్యాణం:** స్వస్తిశ్రీ నలనామ సంవత్సర ఉత్తరాయణ, శిశిర ఋతువు, ఫాల్గుణమాస శుక్లపక్షం, పూర్ణిమ (తిథి) పుబ్బ నక్షత్రయుక్త లగ్నమున అనగా 1917 సంవత్సరం మార్చి 8వ తేదీ గురువారం తెల్లవారుజామున (తెల్లవారితే పౌర్ణమి రోజు) బ్రహ్మీ ముహూర్తమున స్వామి వారి మొదటి కళ్యాణం జరిగింది. జంపనివారి వారసులైన వంకాయలపాటి, రాయంకుల, మర్రి కుటుంబ వారసుల దంపతులు మాత్రమే కళ్యాణంనకు పీటల మీద కూర్చునే రివాజు స్వామివారి మొదటి కళ్యాణం నుండి ఇప్పటి వరకు ఆచారంగా వస్తుంది.

**దేవస్థానం నిర్వహణ:** జంపని వారి ఉమ్మడి ఆస్థిని 15-06-1918లో వారసులు ఆరు భాగాలుగా విభజించి, వంకాయలపాటి కుటుంబ సభ్యులు మూడు భాగాలు, మర్రి కుటుంబ సభ్యులు, రాయంకుల కుటుంబ సభ్యులు చెరొక భాగం తీసుకుని దేవాలయ నిర్వహణకు ఒక భాగం తీసారు.

**సత్రం:** ఆలయంనకు అనుబంధంగా దేవస్థానం వెలుపల ఉత్తరపు వైపు సత్రం నిర్మించబడింది. ఆ సత్రంలో కొంతభాగం (1/3) లో మొదటి పూజారి కాకుమాను శేషయ్యకు నివాస వసతిగృహంగా కేటాయించబడింది. జంపని వారి వారసులకు చెందిన రాయంకుల తాతయ్య పెద్ద చదువులు చదవనప్పటికీ ఆరోజుల్లోనే







విద్య విలువను గుర్తించి మిగిలిన (2/3) భాగంలో హిందూ బాలుర ప్రాథమిక పాఠశాలను నెలకొల్పారు. ప్రవేటు పాఠశాలలను ప్రభుత్వం విలీనం చేసుకునేంతవరకు రాయంకుల తాతయ్య వారసులు నేతృత్వంలో పాఠశాల నడపబడింది. ఆస్కూలులో చదివినవారు నేడు గ్రామంలో నూటికి తొంబై మంది ఉంటారు. సత్రం శిథిలావస్థకు చేరినందున 2015లో పడగొట్టబడింది. ప్రస్తుతం ఈ స్థలంను శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఓపెన్ ఎయిర్ థియేటర్‌గా మార్చి సాంస్కృతిక కార్యక్రమాలు జరుపుతున్నారు.

**పూజారి నియామకం:** ఈ ఆలయం నిర్మాణ సందర్భంలో జంపని వారసులైన రాయంకుల తాతయ్య, వంకాయలపాటి పెద్దయ్య, రత్తయ్య, వెంకయ్య, మాధవరాయుడు కోటిలింగం, మరికొంతమంది గ్రామ ప్రజలు ప్రముఖమైన కొన్ని దేవస్థానములు స్వయంగా పరిశీలించారు. ఆ పరిశీలించే కార్యక్రమములో గుంటూరు జిల్లా, మేడికొండూరు మండలం, విశదల గ్రామంలోని దేవాలయం పరిశీలనకు కూడా వెళ్లారు.

ఆ ఆలయంను గురించి అప్పటి ఆ దేవాలయ పూజారి మరియు గ్రామస్తుల ద్వారా ఆ దేవాలయ వివరాలు తెలుసుకున్నారు. ఆ తరువాత మాటల సందర్భంలో ఆ దేవాలయ పూజారి మీ దేవాలయ అర్చకత్వ పూజారిగా ఎవరిని ఆలోచించారు? అని వీరిని అడుగుట జరిగినది. ఇంకా ఎవరిని అనుకోలేదు అని తాతయ్యగారు అనగానే ఆ పూజారి 'మా మేనల్లుడు కాకుమాను గ్రామం నుండి వచ్చి మా దగ్గర చదువుకుంటూ నా దగ్గర అర్చకత్వం నేర్చుకుంటున్నాడు అని చెప్పి, ఆలయ నిర్మాణం పూర్తి అయిన తరువాత మా మేనల్లుడు శేషయ్యను నియమించుకోవలసినది'గా అభ్యర్థించాడు. రాయంకుల తాతయ్య, జంపని వారసులు చర్చించుకుని సరేనని మాట ఇచ్చుట జరిగింది. ఆ ఇచ్చిన మాట ప్రకారం ఆలయ నిర్మాణం పూర్తి అయిన తరువాత కాకుమాను శేషయ్య ఈ ఆలయ మొదటి పూజారిగా అర్చకత్వం చేపట్టాడు.

ఈ ఆలయం నిర్మించినప్పటి నుండి ఇప్పటి వరకు మొదటి పూజారి శేషయ్య వారసులే ఆలయ అర్చకత్వం కొనసాగించు చున్నారు.

## మొదటి పూజారి కీ॥శే॥ శేషయ్యగారు, సౌభాగ్యమ్మ దంపతులు





**ఆలయ అర్చకత్వం :** శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ అర్చకత్వం మొట్టమొదటి వారు కాకుమాను శేషయ్య గారు. వీరి సతీమణి సౌభాగ్యమ్మ, వీరి తల్లిదండ్రులు కాకుమాను అక్కయ్య, మాచమ్మ. శేషయ్య, సౌభాగ్యమ్మ దంపతుల సంతానం ముగ్గురు కొడుకులు వరుసగా నాగేశ్వరరావు, శివశంకరరావు, సోమసుందరరావు. ప్రస్తుతం శేషయ్య పెద్ద కుమారుడు నాగేశ్వరరావు ఏకైక కుమారుడు కళాధరశర్మ కుమారులు నాగేశ్వరరావు, ఆంజనేయులు ఇద్దరూ కలసి ఒక సంవత్సరం, అలాగే శేషయ్య, సౌభాగ్యమ్మ దంపతుల ద్వితీయ కుమారుడు సోమ సుందరరావు మనవళ్లు కాకుమాను కృష్ణచైతన్య శర్మ, శాయికృష్ణ శర్మ ఇద్దరూ కలసి ఒక సంవత్సరం ధూప, దీప, నైవేద్య, పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**ఆలయ పూజారుల నివాస వసతి గృహాలు :** మొదటి పూజారి శేషయ్య వారసులు ఎవరైతే అలయ అర్చకత్వం నిర్వహిస్తారో వారు నివాసం ఉండుటకు పక్కా నివాస గృహాలు రెండు నిర్మించుట జరిగింది. శ్రీకాశీ విశ్వేశ్వరస్వామివారి దేవస్థానం తరుపున సోమసుందరరావు వారసులకు ఒక వసతి గృహం నిర్మించబడింది. నాగేశ్వరరావు వారసులకు రాయంకుల తాతయ్య, లీలావతి దంపతుల ఏకైక కుమారుడు శేషతల్పశాయి 5లక్షల రుపాయల విరాళం ఇవ్వగా, మరికొంతమంది దాతల సహాయంతో వసతి గృహం నిర్మించారు.





శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం ప్రతిష్ఠించిన తరువాత నాటి నుండి నేటి వరకు దేవస్థానం నిర్వహణ చూసిన జంపని వారసులు వంకాయలపాటి, రాయంకుల, మర్రి కుటుంబ సభ్యులు.

**మొదటితరం వారసులు :** జంపని రామలక్ష్మమ్మ, మద్రి కుటుంబానికి చెందిన రామలింగయ్య, వంకాయలపాటి కుటుంబాలకు చెందిన మాధవరాయుడు, పెద్దయ్య, రత్తయ్య, వెంకయ్య, కోట్లింగం. రాయంకుల కుటుంబాలకు చెందిన శ్యామలరాయుడు, వెంకయ్య (పంతులుగారు) గారలు.

**రెండవ తరం:** వంకాయలపాటి కుటుంబాలకు చెందిన రామయ్య (లేటు) (పలుదేవర్లపాడు), పెదలింగయ్య (లేటు), చిన లింగయ్య(లేటు), రామచంద్రయ్య (మాస్టారుగారు) (లేటు), శివరామకృష్ణయ్య, సాంబశివరావు (మాస్టారుగారు), సూర్యనారాయణ, బలరామకృష్ణయ్య. రాయంకుల కుటుంబాలకు చెందిన తాతయ్య(పంతులుగారు), కోటేశ్వరరావు(పంతులుగారు) (లేటు), మద్రి కుటుంబానికి చెందిన విశ్వేశ్వరరావు(లేటు), గోపాలకృష్ణయ్య గారలు.

**ప్రస్తుత తరం:** రాయంకుల కుటుంబాలకు చెందిన జగన్మోహనరావు, శ్యామసుందరరావు, శేషతల్పశాయి, మద్రి కుటుంబానికి చెందిన డాక్టరు పెద్దయ్య, కోదండరామయ్య, రామలింగయ్య, వంకాయలపాటి కుటుంబాలకు చెందిన శివరామయ్య (లేటు), పెద్దయ్య, వెంకట్రావు, వీరాంజనేయులు, లక్ష్మీమాధవరావు (ప్రస్తుత సర్పంచ్), లక్ష్మిమాధవరమణ, కోటిలింగయ్య, రత్నబాబు, సుధాకరరావు, పట్టాభి రామారావు, శ్రీనివాసరావు, సురేష్ బాబు. శ్రీకాశీవిశ్వేరస్వామి వారి శతాబ్ది కళ్యాణమహోత్సవం పై రెండవతరం వారి నేత్రత్వంలో ప్రస్తుత తరంవారి ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నవి.

**వందవ కల్యాణం:** స్వస్తిశ్రీ మన్మథనామ సంవత్సర ఉత్తరాయణ, శిశిర ఋతువు, ఫాల్గుణమాస శుక్లపక్షం, పూర్ణిమ (తిథి) ఉత్తరానక్షత్రయుక్త లగ్నమున అనగా 2016, మార్చి 23వ తేదీన బుధవారం తెల్లవారురుఝామున గం. 5-00 లకు శ్రీ స్వామివారి వందవ కళ్యాణమహోత్సవ లగ్నము.

**ప్రవచనాలు:** లోగడ శ్రీశ్రీశ్రీ గంగాఅన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వరరస్వామి కల్యాణ మహోత్సవంల సందర్భంగా జరిగిన కార్యక్రమములకు కరుణశ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి, జమ్ములమడక మాధవరాయశర్మ, ప్రసాదరాయ కులపతి, మైలవరపు శ్రీనివాసరావు, యల్లాప్రగడ శ్రీ రంగారావు, యేలూరుపాటి అనంతరామయ్య, కామరాజు అనిల్‌కుమార్ మొదలగు ప్రముఖులు ఆధ్యాత్మిక కార్యక్రమాలపై ప్రవచనాలు చేశారు.

**హరికథలు:** గతంలో శ్రీ ములుకుట్ల సదాశివశాస్త్రి, రాజశేఖరుని లక్ష్మీపతి, కూచిబొట్ల కోటేశ్వరరావు, బుర్రా శివరామకృష్ణ, ధూళిపాళ్ల శివరామకృష్ణయ్య, కాజన విశ్వరూపాచారి మొదలగు ప్రముఖులచే హరికథా గానం చేయించారు.

**మేజువాణి:** శివాలయం మొదటి కల్యాణం నుండి నిరంతరంగా గత ముప్పది సంవత్సరముల క్రిందట వరకు గుడివాడకు చెందిన 'కనకం బృందం (కళావంతులు)' చే మేజువాణి కార్యక్రమం నిర్వహించెడివారు.



**పొనుగుపాడు ప్రధాన వీధి**